


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 08-10-2024 | సంపుటి - 21 | సంచిక -176 | రూ : 4 | పేజీలు: 8




## మేడిగడ్డ ముంపుపై రీసర్వే చేయాలి

- మహారాష్ట్రలో రైతుల రిలే దీక్షలు
- నష్ట పరిహారంపై స్పష్టతనివ్వాలని డిమాండ్

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 7: మేడిగడ్డ బ్యారేజీతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములను రీసర్వే చేసి పరిహారం అందించాలని ఆ రాష్ట్ర రైతులు డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచాలోని తరువాయి 2లో

## వరద నష్టం పనులకు 11,713 కోట్లు రిలీజ్ చేయండి

- తక్షణ సాయం కింద రూ.5,438 కోట్లు ఇవ్వండి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ వినతి
- విభజన సమస్యలను పరిష్కరించండి
- రాష్ట్రానికి మరింత మంది ఐపీఎస్‌లను కేటాయించాలి
- తీవ్రవాద ప్రభావాన్ని తగ్గించేందుకు ఉన్నతమైన ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు వెల్లడి
- ఢిల్లీలో ఎల్‌డబ్ల్యూఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్, అధికారులు
- 2026 వరకు నక్సలిజాన్ని నిర్మూలిస్తం : అమిత్ షా



న్యూఢిల్లీ : తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు రిలీజ్ చేయాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ కోరారు. తక్షణ సాయం కింద రూ. 5,438 కోట్లు ఇవ్వాలని రిక్వెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎస్సార్ ఏపీ జితేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, సీఎం సెక్రటరీ శేషాద్రి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. తరువాయి 2లో

## జమ్మూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ రోజే

- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత
- ఉదయం 8 నుంచి లెక్కింపు షురూ



చండీగఢ్/శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనున్నది. ఈ మేరకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ ప్రారంభిస్తామని ఈసీ ప్రకటించింది. ఆయా పార్టీల ఏజెంట్లందరూ తెల్లవారుజామున ఐదు గంటలకే లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించింది. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా రెండు తరువాయి 2లో



## సీఎంఆర్ టూ లేట్..!

- డెడ్‌లైన్‌ను డోంట్ కేర్ అంటున్న మిల్లర్లు
- గత వానాకాలం టార్గెట్ నేటికీ పూర్తి కాలే..
- మిల్లర్ల మాయాజాలంపై ఆఫీసర్ల నజర్

2లో

## ముప్పై కోట్లకు విమాన ప్రయాణికులు!

- 2030 నాటికి కేంద్రం అంచనాలు
- ఎయిర్‌పోర్టుల అభివృద్ధిపై 11 బిలియన్ డాలర్లు



న్యూఢిల్లీ: ఈ దశాబ్దం ఆఖరు నాటికి (2030) దేశీ యంగా విమాన ప్రయాణికుల సంఖ్య 30 కోట్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో విమానాశ్రయాలను అభివృద్ధి తరువాయి 2లో



## సద్దుల బతుకమ్మ, దసరా కోసం

- సద్దుల బతుకమ్మ, దసరా కోసం6,304 ప్రత్యేక బస్సులు
- ఆర్టీసీకి పోలీస్, రవాణా శాఖ సహకరించాలి: సజ్జనార్

హైదరాబాద్ : సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా టీజీఎస్ ఆర్టీసీకి సహకరించాలని పోలీస్, రవాణాశాఖల అధికారులను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు. దసరా ఆపరేషన్స్పై సోమవారం హైదరాబాద్లోని బస్భవన్లో పోలీస్, రవాణా శాఖల అధికారులతో ఆర్టీసీ సమన్వయ సమావేశం జరిగింది. ఇందులో సజ్జనార్ మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా 6,304 ప్రత్యేక బస్సులను తరువాయి 2లో

## బుల్డోజర్లకు బ్రేక్!

- ఇప్పట్లో నిర్మాణాల కూల్చివేతలు వద్దని ప్రభుత్వ నిర్ణయం
- వ్యవస్థను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవడంపై హైడ్రా దృష్టి
- ఆలోగా చెరువుల సర్వే పూర్తి చేయాలని సర్కారు ఆదేశం
- సుమారు మూడు నెలల పాటు ఈ కసరత్తు కొనసాగే చాన్స్



హైదరాబాద్: వరుసగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో కలకలం రేపిన 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)'కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇటీవలి పరిణామాలు, సంస్థాగత లోపాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. కనీసం 3 నెలలపాటు కూల్చివేతల జోలికి వెళ్లవద్దని సూచించింది. దీనితో హైడ్రా తమ విభాగం అంతర్గత నిర్మాణంపై దృష్టి పెట్టనుంది. మరోవైపు హెచ్ఎండీఏ, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు చెరువులు, కుంటలపై విస్తృత సర్వే చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు.

**ఏర్పడటానికి ముందు నుంచే కూల్చివేతలతో..**

తరువాయి 2లో


## బుల్డోజర్లకు బ్రేక్!

- ఇప్పట్లో నిర్మాణాల కూల్చివేతలు వద్దని ప్రభుత్వ నిర్ణయం
- వ్యవస్థను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవడంపై హైడ్రా దృష్టి
- ఆలోగా చెరువుల సర్వే పూర్తి చేయాలని సర్కారు ఆదేశం
- సుమారు మూడు నెలల పాటు ఈ కసరత్తు కొనసాగే చాన్స్




2లో

# వరద నష్టం పనులకు 11,713 కోట్లు రిలీజ్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)

37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగజీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటలతోపాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్ వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తాము మౌలిక వసతుల పునరుద్ధరణతోపాటు మరమ్మతు పనులను వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబర్ 2న తాను లేఖ రాసిన విషయాన్ని అమిత్ షాకు గుర్తు చేశారు. వరద నష్టం, విభజన చట్టంలోని హామీల అమలు, ఐఏఎస్, ఐపీఎస్ ల సంఖ్య పెంపు ఇతర అంశాలపై అమిత్‌షాతో చర్చించారు. రాష్ట్రంలో పంటలు, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి, రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30న నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఆ నిధులు ఎంతమాత్రం సరిపోవని అన్నారు. అయినా..వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున.. వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. 202425 ఏడాదికి గాను ఎస్డీఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని సీఎం తెలిపారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను, గతంలోని ఎస్డీఆర్ఎఫ్ పను లకు సంబంధించిన నిధుల ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఎస్డీఆర్ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని తెలిపారు.

**విభజన సమస్యలపై దృష్టిపెట్టండి**

ఏపీ విభజన చట్టం అమలుకు సంబంధించి కేంద్ర హోం శాఖ నోడల్ ఆఫీసుగా ఉన్నదని, ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ 10లోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని రిక్వెస్ట్ చేశారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొనని ఆస్తులు, సంస్థలను ఏపీ క్లెయిమ్ చేసుకుంటున్నదని అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

* **అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించండి..**

డ్రగ్స్ కంట్రోల్, ఇతర కీలక అంశాలు, పాలనా సౌలభ్యం కోసం రాష్ట్రానికి అదనంగా 29 ఐపీఎస్ పో స్టులు కేటాయించాలని అమిత్ షాను రేవంత్ కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు. ఐపీఎస్ క్యాడర్‌పై రివ్యూ చేపట్టాలని, అదనపు పోస్టులు కేటాయించాలని రిక్వెస్ట్ చేశారు.

* **ఆ 3 జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి**

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను తిరిగి చేర్చాలని అమిత్ షాను సీఎం రేవంత్ కోరారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తో తెలంగాణకు సరిహ ద్దు ఉండడంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాల విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేండ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవ డానికి నిబంధనలు సడలించాలని రిక్వెస్ట్ చేశారు. తెలంగాణ సరిహద్దుల్లోని మలుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహాముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖలో కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో (ఏఈటీ) శిక్షణ ఇప్పిస్తున్నట్టు చెప్పారు. 202425 ఏడాదిలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలన్నారు. .

**నక్సలిజం నిర్మూలనే టార్గెట్ : అమిత్ షా**

దేశంలో 2026 వరకు వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలిద్దామనిహోం మంత్రి అమిత్ షా మరోసారి పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ టూ లేట్..!

జనగామ : కస్టమ్ మిల్లింగ్ రైస్ అందజేయడంలో మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆఫీసర్లు డెడ్ లైన్ పెడుతున్నా డోంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో సర్కారుకు టైంకు బియ్యం అందడంలేదు. ఒక సీజన్ వడ్లను మరో సీజన్‌కు వాడుకుంటూ రొటేషన్ చేస్తూ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆఫీసర్లు చీకటి దందాకు చెక్‌పెడుతున్నారు.

**గత వానాకాలందే పెండింగ్..**

జనగామ జిల్లాలో గత వానాకాలం సీఎంఆర్ టార్గెట్ నేటికీ పూర్తి కావడం లేదు. సర్కారు కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలోని 58 మిల్లులకు 80,864.240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లకు అందించగా, 86.43 శాతం అనగా, 46,089.182 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే సర్కారుకు అందించారు. ఇంకా 54,273.889 మెట్రిక్ టన్నులు అందించాల్సి ఉంది. ఖిలాషాపూర్ పీవీఆర్ ఆగ్రో మిల్లు, స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి రాజరాజేశ్వరీ బిన్నీ రైస్ మిల్, కేశవాపూర్ చల్లా ఏజెన్సీస్ మిల్లు, జఫర్ గఢ్‌ఉదయశ్రీ రైస్ మిల్లు, కంచనపల్లి రాజరాజేశ్వరీ మిల్లు, కన్నెబోయిన గూడెం శ్రేష్ట రైస్ మిల్లు, సూరారం సంతోషీమాత రైస్ మిల్లు, కుందారం విజయ దుర్గా రైస్ మిల్లు నుంచి ఎక్కువ మొత్తం సీఎంఆర్ పెండింగ్ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

గత యాసంగిలో 49 మిల్లులకు కొనుగోలు కేంద్రాల ద్వారా 142 వేల 806.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందించగా, ఇప్పటి వరకు 59.75 శాతం అనగా, 57,864.438 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అందించారు. ఇంకా 96,844.687 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సర్కారుకు అందించాల్సి ఉంది. మిగిలిన బియ్యాన్ని త్వరగా అందించాలని ఆఫీసర్లు రివ్యూ మీటింగ్‌లు పెట్టి మిల్లర్లను హెచ్చరించినా, పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**మిల్లర్ల మాయాజాలం..**

సీఎంఆర్ రైస్ అందించడంలో మిల్లర్లు రొటేషన్ దందా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సర్కారు కొనుగోళ్ల ద్వారా అందించే వడ్లను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే సీజన్ ప్రకారం రైస్‌అందించకుండా జాప్యం చేస్తున్నారు. దీంతో అధికారులు మిల్లర్ల మాయాజాలంపై ఫోకస్‌పెట్టారు. ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. ఇటీవల అధికారుల తనిఖీల్లో దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ సాయిరామ్ మోడ్రన్ బిన్నీ రైస్ మిల్ లో అవకతవకలు బయటపడ్డాయి. రూ 5.67 కోట్ల విలువ చేసే సీఎంఆర్ మాయమైనట్లు సివిల్‌సప్లై అధికారులు గుర్తించి, యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. రైస్ మిల్లర్ తోపాటు కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులను గుర్తించి సొమ్మును రికవరీ చేయాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. సదరు మిల్లర్‌కు 202223, 202324 కు సంబంధించిన యాసంగి, వానాకాలం సీజన్లకు 1987.560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇవ్వగా, కేవలం 143.038 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే అందించారు. రూ.5.67 కోట్ల విలువైన 1774.071 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు మాయంకావడంతో చర్యలకు ఆదేశాలిచ్చారు. కలెక్టర్ ఆదేశాలిచ్చి సుమారు 15 రోజులు కావస్తున్నా, అక్కడి రెవెన్యూ అధికారులు, పోలీసులు అంతగా పట్టింపులేనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

**మిల్లర్లను ఆదేశించాం..**

సకాలంలో సీఎంఆర్ అందించాలని జిల్లాల్లోని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశాం. పూర్తిగా వెనకబడిన మిల్లర్లను హెచ్చరించాం. దేవరుప్పుల మండలం మన్‌పహాడ్‌లో ఇటీవల చేపట్టిన తనిఖీల్లో రూ.5 కోట్ల పై చిలుకు విలువ చేసే సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. కలెక్టర్ ఆదేశాల మేరకు రికవరీకి చర్యలు తీసుకుంటున్నాం. సీఎంఆర్ సేకరణను మరింత స్పీడప్ చేస్తాం. హథీరామ్, సివిల్ సప్లై డీఎం, జనగామ

# సద్దుల బతుకమ్మ, దసరా కోసం 6304 ప్రత్యేక బస్సులు

(మొదటిపేజీ తరువాయి)

నడుపుతున్నదని వివరించారు. మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో గతేడాది కంటే ఈ సారి రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో అదనంగా 600 స్పెషల్ సర్వీసులను నడపాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బొరబండ, శంషాబాద్లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసినట్లు తెలిపారు. జేబీఎస్ నుంచి 1602, ఎల్బీనగర్ నుంచి 1193, ఉప్పల్ నుంచి 585, ఆరాంఘర్ నుంచి 451 అదనపు బస్సులను నడుపుతున్నట్లు సజ్జనార్ వివరించారు. తిరుగు ప్రయాణం రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 13, 14వ తేదీల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ tgsrtcbus.in లో చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్ సిటీ అదనపు కమిషనర్ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. పండుగ వేళల్లో టీజీఎస్ఆర్టీసీకి తమ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, అశోక్ కుమార్, రాచకొండ ట్రాఫిక్ డీసీపీలు శ్రీనివాసులు, మనోహర్, ట్రాఫిక్ అదనపు డీసీపీలు వీరన్న, ఎండీ మాజిద్, రవాణా శాఖలకు చెందిన ఆర్టీఏలు వాణి, పురుషోత్తం రెడ్డి, సుభాశ్ రెడ్డి , టీజీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ ముంపుపై రీసర్వే చేయాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రిలే దీక్షలు ప్రారంభించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముంపునకు గురయ్యే భూములను తక్కువగా చూపిస్తూ పరిహారం చెల్లించాలని యత్నించిందని విమర్శించారు. భూములను రీసర్వే చేయాలని సంవత్సరం క్రితం తాము రిలే దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. అప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం తమ నిరసనను పట్టించుకోకపోవడంతో మహారాష్ట్ర ప్రభుత్వమే 138 హెక్టార్లకు పరిహారం చెల్లించిందని, ముంపునకు గురయ్యే మరో 400 ఎకరాల భూములను రీసర్వే చేయించేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు.

# బుల్డోజర్లకు బ్రేక్!

(మొదటిపేజీ తరువాయి)

చెరువుల ఆక్రమణల తొలగింపు కోసం హైడ్రా ఏర్పడటానికి ముందే.. జీహెచ్ఎంసీ అధీనంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, 'విజిలెన్స్ అండ్ డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం)'రూపంలో కూల్చివేతలు ప్రారంభించారు. జూన్ 27న ఫిల్మ్‌నగర్ కోఆపరేటివ్ సొసైటీలో తొలి ఆపరేషన్ చేపట్టారు. నార్నే గోకుల్ ఆక్రమించిన లోటస్ పాండ్‌లోని 0.16 ఎకరాలకు విముక్తి కల్పించారు. తర్వాత ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసి, ఓఆర్ఆర్ వరకు పరిధిని కల్పిస్తూ జూలై 19న ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి దాదాపు 20 చోట్ల అక్రమ నిర్మాణాలను తొలగించారు. 50 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి, చెరువులను పరిరక్షించారు.

**విరామానికి కారణాలెన్నో..**

హైడ్రా ప్రభావంతో రాష్ట్రంలో, ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. ఇళ్లు, స్థలాల క్రయవిక్రయాలు పడిపోయాయి. మరో వైపు అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతల వ్యవహారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్టు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది.

నది వెంట ఇళ్ల సర్వే, ఖాళీ చేయించడం, కూల్చివేయడం వంటి చర్యలు చేపట్టింది. మూసీ ప్రాజెక్టుతో హైడ్రాకు సంబంధం లేకపోయినా.. రెండింటి కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. ఈ కారణాల నేపథ్యంలో ప్రభుత్వం హైడ్రా కూల్చివేతలకు తాత్కాలికంగా బ్రేక్ వేసింది.

**'హైడ్రా'వ్యవస్థ నిర్మాణంపై ఫోకస్**

కనీసం మూడు నెలల పాటు హైడ్రా ఆపరేషన్లు నిలిపివేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ సమయంలో హైడ్రాకు సంబంధించిన పలు అంశాలను చక్కదిద్దనున్నట్టు సమాచారం. ప్రస్తుతం హైడ్రాకు పూర్తిస్థాయిలో సిబ్బంది లేరు. ఇటీవలే వివిధ విభాగాల నుంచి 169 మందిని డిప్యూటేషన్‌పై నియమించారు. కానీ పోలీసు విభాగం నుంచి వచ్చిన 20 మంది మినహా మరే ఇతర విభాగాల సిబ్బంది హైడ్రా విధుల్లో చేరలేదు. మరోవైపు హైడ్రాలో చేరేందుకు ఆసక్తి చూపుతూ కొందరు ఉద్యోగులు దరఖాస్తు పెట్టుకున్నారు. అయితే వారిని రిలీవ్ చేయడానికి పలువురు శాఖాధిపతులు విముఖత చూపుతున్నట్టు తెలిసింది. ప్రస్తుతం హైడ్రా వినియోగిస్తున్న కార్యాలయంతోపాటు సిబ్బందిలో దాదాపు అంతా జీహెచ్ఎంసీకి సంబంధించిన వారే.

# జమ్మూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ రోజే

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేసినట్లు సెంట్రల్ ఎన్నికల కమిషన్ కూడా ప్రకటించింది. హర్యానాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు స్టేట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పంకజ్ అగర్వాల్ తెలిపారు. ఈ నెల 5వ తేదీన హర్యానాలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి. మొత్తం 1,031 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 464 మంది ఇండిపెండెంట్లు, 101 మహిళలు పోటీ చేస్తున్నారు. 67.90 శాతం ఓటింగ్ నమోదైంది. ఇటీవల విడుదలైన ఎగ్జిట్ పోల్ ఫలితాలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయి. అటు బీజేపీ నేతలు మాత్రం గెలుపుపై ధీమాగా ఉన్నారు. వరుసగా మూడో సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెప్తున్నారు. అదేవిధంగా, జమ్మూ కాశ్మీర్‌లోనూ ఓట్ల లెక్కింపునకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. మొత్తం 20 కౌంటింగ్ సెంటర్లను సిద్ధం చేసింది. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అన్ని జిల్లాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేసింది. అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది, ఆయా పార్టీల ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతిస్తామని ఈసీ అధికారులు తెలిపారు.

# ముప్పై కోట్లకు విమాన ప్రయాణికులు!

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు సుమారు 11 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఫ్రెంచ్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (జీఐఎఫ్ఏఎస్) సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. అత్యంత వేగంగా ఎదుగుతున్న సివిల్ ఏవియేషన్ మార్కెట్లలో భారత్ కూడా ఒకటని, పెరుగుతున్న డిమాండ్‌కి అనుగుణంగా ఎయిర్‌లైన్స్ కూడా తమ విమానాల సంఖ్యను పెంచుకుంటున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా 157 విమానాశ్రయాలు, హెలిపోర్టులు, వాటర్‌డ్రోమ్‌లు ఉన్నాయని చెప్పారు. వినియోగంలో ఉన్న ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్య 2025 ఆఖరు నాటికి 200కి పెరగవచ్చని పేర్కొన్నారు. వచ్చే 2025 ఏళ్లలో మరో 200 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణ అనుకూల విమాన ఇంధన సరఫరా వ్యవస్థను పటిష్టంగా తీర్చిదిద్దడంపై భారత్, ఫ్రాన్స్ కలిసి పని చేయొచ్చని ఆయన తెలిపారు.

**ఎయిర్‌బస్**

భారత మార్కెట్ నుంచి విడిభాగాల కొనుగోళ్లను మరింతగా పెంచుకోనున్నట్లు ఎయిర్‌బస్ సీఈవో గిలామీ ఫౌరీ తెలిపారు. 2019 2024 మధ్య కాలంలో భారత్ నుంచి సర్వీసులు, విడిభాగాల కొనుగోళ్లను రెట్టింపు స్థాయిలో 1 బిలియన్ యూరోలకు పెంచుకున్నట్లు వివరించారు. తమకు ఇక్కడ 100కు పైగా సరఫరాదారులు ఉన్నట్లు జీఐఎఫ్ఏఎస్‌లో పాల్గొన్న సందర్భంగా ఫౌరీ చెప్పారు. జీఐఎఫ్ఏఎస్‌లో భాగమైన కంపెనీలు భారత్ నుంచి ఏటా 2 బిలియన్ డాలర్ల పైగా కొనుగోళ్లు జరుపుతున్నాయని పేర్కొన్నారు. ఎయిర్‌బస్‌కు 8,600 విమానాల ఆర్డర్ బుక్ ఉండగా, ఈ ఏడాది 770 ప్లేన్లను ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. దేశీయంగా ఇండిగో, ఎయిరిండియా కలిసి 1,000కి పైగా విమానాల కోసం ఆర్డరు ఇచ్చాయి.

# బుల్డోజర్లకు బ్రేక్!

హైదరాబాద్: వరుసగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో కలకలం రేపిన 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)'కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇటీవలి పరిణామాలు, సంస్థాగత లోపాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. కనీసం 3 నెలలపాటు కూల్చివేతల జోలికి వెళ్లవద్దని సూచించింది. దీనితో హైడ్రా తమ విభాగం అంతర్గత నిర్మాణంపై దృష్టి పెట్టనుంది. మరోవైపు హెచ్ఎండీఏ, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు చెరువులు, కుంటలపై విస్తృత సర్వే చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు.

**ఏర్పడటానికి ముందు నుంచే కూల్చివేతలతో..**

చెరువుల ఆక్రమణల తొలగింపు కోసం హైడ్రా ఏర్పడటానికి ముందే.. జీహెచ్ఎంసీ అధీనంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, 'విజిలెన్స్ అండ్ డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం)'రూపంలో కూల్చివేతలు ప్రారంభించారు. జూన్ 27న ఫిల్మ్‌నగర్ కోఆపరేటివ్ సొసైటీలో తొలి ఆపరేషన్ చేపట్టారు. నార్నే గోకుల్ ఆక్రమించిన లోటస్ పాండ్‌లోని 0.16 ఎకరాలకు విముక్తి కల్పించారు. తర్వాత ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసి, ఓఆర్ఆర్ వరకు పరిధిని కల్పిస్తూ జూలై 19న ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి దాదాపు 20 చోట్ల అక్రమ నిర్మాణాలను తొలగించారు. 50 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి, చెరువులను పరిరక్షించారు.

**విరామానికి కారణాలెన్నో..**

హైడ్రా ప్రభావంతో రాష్ట్రంలో, ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. ఇళ్లు, స్థలాల క్రయవిక్రయాలు పడిపోయాయి. మరో వైపు అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతల వ్యవహారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్టు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. నది వెంట ఇళ్ల సర్వే, ఖాళీ చేయించడం, కూల్చివేయడం వంటి చర్యలు చేపట్టింది. మూసీ ప్రాజెక్టుతో హైడ్రాకు సంబంధం లేకపోయినా.. రెండింటి కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. ఈ కారణాల నేపథ్యంలో ప్రభుత్వం హైడ్రా కూల్చివేతలకు తాత్కాలికంగా బ్రేక్ వేసింది.

**'హైడ్రా'వ్యవస్థ నిర్మాణంపై ఫోకస్**

కనీసం మూడు నెలల పాటు హైడ్రా ఆపరేషన్లు నిలిపివేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ సమయంలో హైడ్రాకు సంబంధించిన పలు అంశాలను చక్కదిద్దనున్నట్టు సమాచారం. ప్రస్తుతం హైడ్రాకు పూర్తిస్థాయిలో సిబ్బంది లేరు. ఇటీవలే వివిధ విభాగాల నుంచి 169 మందిని డిప్యూటేషన్‌పై నియమించారు. కానీ పోలీసు విభాగం నుంచి వచ్చిన 20 మంది మినహా మరే ఇతర విభాగాల సిబ్బంది హైడ్రా విధుల్లో చేరలేదు. మరోవైపు హైడ్రాలో చేరేందుకు ఆసక్తి చూపుతూ కొందరు ఉద్యోగులు దరఖాస్తు పెట్టుకున్నారు. అయితే వారిని రిలీవ్ చేయడానికి పలువురు శాఖాధిపతులు విముఖత చూపుతున్నట్టు తెలిసింది.

**జల వనరుల 'లెక్క'తేల్చేలా..**

జల వనరుల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా హైడ్రాను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం చెబుతోంది. తొలిదశలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలకు సంబంధించిన ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్)లో ఉన్న ఆక్రమణలు తొలగించాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ చేపట్టడానికి ముందు ఆయా చెరువులు, వాటి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను నోటిఫై చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తికాకపోవడాన్ని ఇటీవల న్యాయస్థానం సైతం ప్రశ్నించింది. దీనికోసం రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాలతోపాటు హెచ్ఎండీఏ ఉమ్మడిగా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.

# హైదరాబాద్ లోని సమస్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమీక్ష




భువన గిరి జిల్లా, (ప్రజాస్ఫూర్తి) : ఢిల్లీలో పార్లమెంట్ హాల్ లో జరిగిన మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ , హైదరాబాదులోని ట్రాఫిక్ సమస్య తో పాటు వరంగల్, కరీంనగర్ నగరాల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన) గత 10 సంవత్సరాలలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మంజూరు చేయాల్సిన 118.64 లక్షల ఇండ్లలో , కేవలం 1.58 లక్షల ఇళ్లను మాత్రమే మంజూరు చేసింది, ఆంధ్రప్రదేశ్ 21.37 లక్షలు, ఉత్తరప్రదేశ్ 17.76 లక్షలు,మహారాష్ట్ర 13.64 లక్షలు మరియు గుజరాత్ 13.64 లక్షల ఇండ్లు మంజూరు చేశారు.గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సమన్వయం లేక రాష్ట్రానికి కేటాయించిన వాటి కోసం పోరాడడంలో విఫలం అయిందన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ కొత్త ప్రభుత్వం "ప్రజా పాలన " అర్హులైన పేద ప్రజల డేటాను సేకరించిందన్నారు. దాదాపు 33.88 లక్షల ఇండ్లు అవసరం కాగా, వచ్చే 5 ఏళ్లలో 1 కోటి ఇండ్లను పూర్తి చేయాలని భారత ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఈ ఏడాది 6 లక్షల ఇండ్లను కేటాయించాలని కోరారు. మెట్రో , ప్రజా రవాణా సంబంధిత సమస్యలకు సంబంధించి హైదరాబాద్ వంటి నగరం దాదాపు 50 కి.మీ చుట్టూ విస్తరించడం, ప్రజా రవాణా లేక కనెక్టివిటీ లేకపోవడం నిరుద్యోగం , ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటుంది,ఈ విషయంలో రాష్ట్రాలను సమీక్షించి, మద్దతు ఇవ్వాలి. గ్లోబల్‌తో పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాల చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామ పంచాయతీలు పట్టణీకరణగా మారుస్తూ మున్సిపాలిటీలుగా మారాయన్నారు. అనధికారిక లేఅవుట్ల వలన సరైన రోడ్లు, నీటి సరఫరా , మురుగునీరు వ్యవస్థ సరిగా లేవు, లేదా ప్రణాళికాబద్ధంగా లేవు, కాబట్టి ఈ క్రమంలో మా కమిటీ సమావేశాలను ఫలవంతం చేయడానికి వచ్చే 5 సంవత్సరాలలో పట్టణీకరణ జరగాలి అని కోరారు.హైదరాబాదు చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామపంచాయతీలు ఈరోజు మున్సిపాలిటీలు కార్పొరేషన్లు గా మారాయి లేఔట్లు రెగ్యులరైజ్ కాకపోవడం వల్ల మౌలిక సదుపాయాల లోపం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల అన్ని నియోజకవర్గాలకు సంబంధించి కూడా ఇదే పరిస్థితి ఉందన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ , పట్టణ వ్యవహారాలకు సంబంధించిన మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశానికి చైర్మన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఇతర లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యుల తో కలిసి హాజరయ్యారు,

## ఘనంగా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీ నగర్ లో శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయ ప్రాంగణం లో కల్చరల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ నాయకులు జల్దా లక్ష్మి నాథ్, సాయి గౌడ్, శ్రీధర్, తిమ్మయ్య, బాలయ్య,శ్రీనివాస్ గౌడ్,బిక్షపతి, రాజు, విజయ్,నీలగిరి, శ్రీనివాస్, సందీప్, కిరణ్, భరత్,పాల్గొన్నారు.

## అధికారులు సమాధానం చెప్పాలి




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ 36వ వార్డులో కడుతున్న ఈ నిర్మాణం వాటర్ ప్లాంట్ కోసమని అనుమతి ఉన్నదా.. అది సింగరేణి స్థలం, సింగరేణి వారు కూడా పబ్లిక్ కోసం వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం అనుమతి ఇచ్చాము. ఆ స్థలం భవిష్యత్ తరాలకు పబ్లిక్కు మాత్రమే ఉపయోగపడాలి, అని ఏమైనా రాసి ఇచ్చిందా అది, అది మునిసిపాలిటీ వారు టేక్ అప్ చేసుకొని భవిష్యత్తులో ప్రజానీకానికి మాత్రమే ఉపయోగపడేలా భవనం ఉంటుందా లేదా ??, ఇది పేదల పేరుతో కబ్జా జరుగుతుందా ??, నిజంగా పేదల కోసమేనా*?? రెవెన్యూ అధికారులు సింగరేణి అధికారులు మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని సేవ్ కొత్తగూడెం.. సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేస్తున్నారు.

## మల్లికాంబకు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని మైలారం గ్రామపంచాయతీకి చెందిన రెబ్బ రామచంద్ర రావు ,సతీమణి మల్లికాంబ పక్షవాతంతో మంచాన పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్పనా చౌదరి బాధితురాలు మల్లికాంబ కు 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిస్వాయితకు గురై సమాజంలో సహకారం కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేద ప్రజలను ఆదుకోవడమే కొల్లి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ ద్వారా ఎన్నో నిరుపేద గ్రామాలకు చేయూతనిస్తున్నామన్నారు. సమాజంలో ప్రధానంగా విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర సమస్యలపై దృష్టి సారించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సభ్యులు వాలంటీర్లు జలీల్ పాషా, బొబ్బల రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుంజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలు జారి వృద్ధుడు మృతి



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రమాదవశాత్తు ఓ వృద్ధుడు కింద పడి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.... ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన తాడేపు ఉప్పలయ్య (60) అనే వృద్ధుడు కాలుజారి కింద పడటంతో మృతి చెందినట్లు ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపారు. ఉప్పలయ్య ఆదివారం సాయంత్రం 6గంటల సమయంలో తన వ్యవసాయ కరెంట్ మోటార్‌ను బంద్ చేయడానికి వెళ్లి పొలం ఒడ్డు మీద నుంచి నడుస్తూ ప్రమాద వశాత్తు కాలు జారి కిందపడటంతో మృతి చెందాడని మృతుని కొడుకు తాడేపు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తుతున్నాం

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తుతున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూ.3 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ ,, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు అని, ప్రజల సౌకర్యార్థం రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల అంచనావ్యయం తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. సంక్షేమం ,. అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానన్నారు. ఈ కార్యక్రమంలో యండి. ఇబ్రహీం, రాంకీ పెరల్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల 34 మంది లబ్ధిదారులకు ఎమ్మార్వో తో కలిసి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ , మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, నాయకులు దేవిడ్,బి. నర్సింలు,అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, శ్రీను, పబ్బతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన డోకూరి ప్రభాకర్ రెడ్డి



తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల 34 మంది లబ్ధిదారులకు ఎమ్మార్వో గారితో కలిసి చెక్కులు పంపిణీ చేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ , మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, నాయకులు దేవిడ్,బి. నర్సింలు,అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, శ్రీను, పబ్బతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలి

- **ఎస్.కె మహబూబ్ పాషా - ఫలాహార దీక్షకు జలాల్ సంఘీభావం**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లిమండల పరిధిలోని జాకారం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు

షేక్ మహమూద్ పాషా ఫలాహార దీక్ష పూర్తయ్యే లోపు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ మొహమ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్.జి.టీలకు ఓటు హక్కు కల్పించాలని 108 రోజుల ఫలాహార దీక్ష చేస్తున్న విషయం విదితమే. దీక్ష ఆదివారానికి 99వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో జలాల్ ఎస్. ఎం.పాషకు సంఘీభావం, పూర్తి మద్దతు ప్రకటించారు. జలాల్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో చాలా బలమైన ఉద్యమాన్ని నడిపిస్తున్న వ్యక్తిగా పాషాను కొనియాడారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో 108 రోజులపాటు ఫలాహార దీక్ష చేయడం అత్యంత కఠినమైన విషయంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి రాబోయే సమాజానికి మంచి పౌరులను తయారు చేసే వృత్తి అని వాటిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయవద్దని జలాలు అన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఈ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుండడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని ఉపాధ్యాయ సంఘాలతో వారికున్న సమస్యలేంటో చర్చించి పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. పాష చేస్తున్నదీక్ష చివరి దశకు చేరుకున్న సందర్భంలో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, దీక్ష తర్వాత సైతం కూడా ఉపాధ్యాయ సమస్యలపై అన్ని రకాల సహకారాలు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నట్లుగా జలాల్ తెలిపారు. తన దీక్షకు జలాల్ మద్దతు ఇవ్వడం పట్ల ఎస్.ఎం.పాష హర్షం వ్యక్తం చేశారు.

## ఇజ్రాయిల్ అమానుష, హత్యాకాండపై ప్రపంచదేశాలు స్పందించాలి

- **గాజాలో జరుగుతున్న మారణహోమంపై కేంద్రం వైఖరేంటి..?**
- **వామపక్షాల జిల్లా నేతలు**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అగ్రదేశం అమెరికా అండతోనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమం సృష్టిస్తోందని, దీనిపై ప్రపంచదేశాలు స్పందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, సిపిఐ (ఎంఎల్) చంద్రన్నవర్గం జిల్లా నాయకులు బానోత్ ఊక్లా, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గోపాలరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు అన్నారు. ఇజ్రాయిల్ దుశ్చర్యల నిరసిస్తూ, పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ జాతీయ వామపక్ష పార్టీల పిలుపుమేరకు సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ మీదుగా రైల్వే స్టేషన్ సెంటర్ వరకు సంఘీభావ, నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై అత్యంత క్రూరత్వనగా, కిరాతకంగా ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతోందని, ఏడాది కాలంగా ఈ మరణహోమం జరుగుతున్నా ప్రపంచదేశాలు నోరుమెదపకుండా అమెరికాకు భయపెడుతున్నాయా అని ప్రశ్నించారు. సామ్రాజ్యవాద శక్తుల అండతో తమ భూభాగాన్ని ఆక్రమించి వందేళ్లుగా చిత్రహింసలకు గురిచేస్తున్న ఇజ్రాయిల్ అమానుష చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలస్తీనాపై జరుగుతున్న మారణహోమంపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసి వారికి అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచదేశాలు స్పందించి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పి వారికి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించాలని కోరారు. సలిగంటి శ్రీనివాస్, లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్, నిమ్మల రాంబాబు, ఉమర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, నేరెళ్ల రమేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, బోయిన విజయ్ కుమార్, భూక్యా శ్రీనివాస్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, అన్నవరపు సత్యనారాయణ, నాగేశ్వరరావు, వీరన్న, లక్ష్మి, రేపాకులా శ్రీనివాస్, బాలకృష్ణ, రఘు, ఎమ్మెల్ పార్టీల నాయకులు భూక్యా కిషన్, సర్ప కృష్ణ, సాంబ, బానోత్ శివం, గణేష్, పి లక్ష్మణ్, చంద్రశేఖర్, రామకృష్ణ, కుంజా కృష్ణ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## జలాలకు ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా, (ప్రజాస్ఫూర్తి) : ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామం,,గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి మధ్యలో ఉన్నటువంటి బిక్కేరు వాగులోని చెక్ డ్యామ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకురు,గుండాల మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



రాజాపేట, (ప్రజాస్ఫూర్తి) : రాజపేట మండలంలోని రఘునాథపురం, రాజపేట గ్రామాలలో కొలువుతీరిన నవరాత్రి ఉత్సవాల దుర్గామాత అమ్మవారికి సోమవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు , తదితరులు వెంట ఉన్నారు.

# ఘనంగా మదర్ డైరీ ఛైర్మన్ ప్రమాణస్వీకార మహోత్సవం

* **హజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి (ప్రజాస్ఫూర్తి ) : హైదరాబాద్ హయత్ నగర్ నల్లగొండరంగారెడ్డి మదర్ డెయిరీ ఛైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి , డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్లుభవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భరత్ గౌడ్ , ఆలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



శేరిలింగంపల్లి (ప్రజాస్ఫూర్తి) : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆట పాటలతో సందడి చేశారు. ఈ వేడుకలకు వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ నూతన సీఐగా నర్సింహా రాజు బాధ్యతలు స్వీకరణ



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా టి. నరసింహ రాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటేక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన ఆయన బాలానగర్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ నవీన్ కుమార్ రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా బాలానగర్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలుగాని, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగినా వెంటనే మా దృష్టికి తీసుకుని రావాలని వారు తెలిపారు. ప్రజలకు శాంతిభద్రతల్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామన్నారు. బాలానగర్ పరిధిలోని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఆదివాసి ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యం

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఆదివాసి ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాధమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని ప్రారంభించారు. మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామమైన బూరుగుపాడులో శిథిలావస్థకు చేరిన గుడిసెలో చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని గమనించిన చర్ల పోలీసులు వెంటనే శాశ్వత పాఠశాల భవనాన్ని నిర్మించడం జరిగింది. పోలీసులు తమ గ్రామానికి చేసిన సహాయాన్ని చూసి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీకి , ఇతర పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ,వారిని కనీస సౌకర్యాలకు దూరం చేస్తూ నిషేధిత మావోయిస్టులు తమ స్వార్ధ ప్రయోజనాలకు ఆదీవాసీలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు. మావోయిస్టు నాయకులు ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఏ చిన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని ఈ సందర్బంగా తెలియజేసారు. కేవలం వారి పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా మీటింగ్ లకు తీసుకెళ్లి మైనర్లను,యువతీయువకులను తమ పార్టీలో చేర్చుకుని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. నిషేధిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు.చర్ల సిఐ రాజు వర్మ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు గ్రామంలోని పిల్లలందరూ ప్రతిరోజూ హాజరయ్యి బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించే విధంగా గ్రామస్తులంతో బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ ను,స్వీట్స్,పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై నర్సిరెడ్డి సీఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ , ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

* **కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
* **ప్రజావాణిలో 82 అర్జీలు**



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల:ప్రజల నుంచి వచ్చే ప్రజావాణి అర్జీలకు అధికారులు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ శాఖ సమస్యలను కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా ఆయా మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 38, జిల్లా పంచాయతీ అధికారికి 7, వ్యవసాయ శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్, ఉపాధి కల్పన శాఖ, డీఎండబ్ల్యూఓకు 4 చొప్పున, ఎంపీడీవో కోనరావుపేటకు, నీటి పారుదల శాఖకు రెండు చొప్పున, వేములవాడ మున్సిపల్ ,ఎంపీడీవో తంగళ్ళపల్లి గంభీరావుపేట, బోయినపల్లి, వీర్నపల్లి కార్యాలయాలు, డిడబ్ల్యూఓ, ఎస్సీ కార్పొరేషన్, నీటిపారుదల శాఖ, డీఎస్ సీడీఓ, ఈఈ పిఆర్, సర్వే, విద్యాశాఖ, సెస్, హ్యాండ్లు హ్యాండ్లూ అండ్ టెక్స్టైల్స్, పరిశ్రమల శాఖ కార్యాలయాలకు ఒకటి చొప్పున అర్జీలను వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు చెక్కులను అందజేత




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు సభ్యులకు రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు.చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చెక్కులు అందజేసిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టులకు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను,పునరావాస సహాయాన్ని అందించే విధంగా పోలీస్ శాఖ తరపున బాధ్యత తీసుకుంటామని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు,సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.సాయి మనోహర్,ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ , ఎస్సై నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల లొంగిపోయిన మడివి సోమమ్మ(సునీత) కు రూ.4,00,000, మడకం లింగా(రాకేష్) రూ. 4,00,000, మడివి భద్రయ్య(భుద్ర) రూ. 4,00,000 , కట్టం పొజ్జయ్య యకు రూ. 40,000, కల్మ బుద్ర 20,000 లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు సభ్యులకు రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు.

# పేద అనారోగ్య బాధితులకు ఓ వరం సిఎంఆర్ఎఫ్



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: పేద అనారోగ్య బాధితులకు ఓ వరం లాంటిది సిఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలంలో 25 మంది లబ్ధిదారులకు మంజూరైన 11లక్షల రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందనని అన్నారు. చెక్కులు మంజూరు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు గజ్జెల రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, ఉచ్చిడి బాల్రెడ్డి, తలారి నర్సయ్య, యువత అధ్యక్షులు రంజాన్ నరేష్, మిరుదొడ్డి భాను, కొప్పు రమేష్, గోవర్ధన్ నాయక్, గ్రామాల అధ్యక్షులు గాంత రాజు, మొర్రయిపల్లే కూమార్, మద్దికుంట కొండయ్య, గన్నె భాను, తూపాకుల శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, వెలుముల రామచంద్ర రెడ్డి, డైరెక్టర్లు బద్దిపడిగ ప్రతాపరెడ్డి, నల్ల బుచ్చయ్య, పోతారం నవీన్ గౌడ్, కొట్టూరి నవీన్, పోతారం వంశీ గౌడ్, తలారి నరసయ్య, మచ్చ కొండయ్య, నల్ల బాలేల్లు తదితరులున్నారు.

# మంగంపెట్ ముదిరాజ్ సంఘం ఎన్నిక



జిన్నారం, ప్రజాస్ఫూర్తి 07: మండలంలోని మంగంపేట గ్రామ ముదిరాజ్ సంఘం ఎన్నికలు నిర్వహించారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా ఎగుల వెంకటేష్ ముదిరాజ్ ,ఉపాధ్యక్షులుగా చింతలచెర్వు బిక్షపతి ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శిగా ఆకుల ఆంజనేయులు ముదిరాజ్, కోశాధికారిగా అబ్బుగారి రాములు ముదిరాజ్, సలహా దారులుగా సంఘం లోని కమిటీ సభ్యులు వున్నారు. ముదిరాజ్ ల సమస్యలపై పోరాడతానని నూతన అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు.

# పారిశుద్ధ కార్మికునికి ఆర్థిక సహాయం అందజేత



మల్కాజ్గిరి, (ప్రజాస్ఫూర్తి ) : మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ఆదేశాల మేరకు మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వినాయక్ నగర్ డివిజన్లో మల్కాజ్గిరి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న ఓ కుటుంబానికి పిట్టల నాగరాజు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటి వాళ్లను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



మల్కాజిగిరి, (ప్రజాస్ఫూర్తి) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రా నెహ్రూ నగర్ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారిని శ్రీ మహా చండీ అలంకారంలో పూజారి అలంకరించారు. కమిటీ సభ్యులు కన్నమళ్ళ నాగరాజ్ , రాంచందర్ ,బాలరాజ్ యాదవ్, రవి,భూములు, శంకర్ తో పాటు స్థానికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు శంకర్, నర్సింగ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

